# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం | 21 మే 2025 | పేజీలు 8


- కుత్బుల్లాపూర్ కైసర్ నగర్‌లో పేదల డబుల్ బెడ్రూం వాసుల గగ్గోలు..
- పేదల అపార్ట్‌మెంట్ నిర్వహణ ఖర్చులు, కుటుంబానికి నెలకి రూ.1 వెయ్యి..
- నూతన అపార్ట్‌మెంట్‌లకి వాటర్ ప్రూపింగ్ కోసం అదనంగా కుటుంబానికి రూ.3 వేలు..
- డబ్బులు ఇవ్వకుంటే కరెంట్ కట్ చేస్తామని బెదిరింపులు..
- ఈనెల 25-26న ఎంఎల్‌ఏ మీటింగ్‌కి కూడా ఒక్కో బ్లాక్‌కి రూ.15 వేలు అదనం..
- డబుల్ ఇళ్ళ సముదాయంలో లబ్ధిదారులను కాల్చుకు తింటున్న అసోసియేషన్..

లిపేదలు నివసించే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ సముదాయంలో..! అసోసియేషన్‌ల పేరుతో వసూళ్ళ దందా కొనసాగుతుంది.. 7 బ్లాక్‌ల్లో నివసిస్తున్న 756 కుటుంబాలపై అసోసియేషన్ ఒత్తిడికి లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు.. నూతనంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళలోకి చేరుకున్న లబ్ధిదారులకు, "నిర్వహణ" (మేంటెనెన్స్) పేరుతో అసోసియేషన్ సభ్యులు, అధిక భారం మోపుతూ, బెదిరింపులతో వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.. దీనికంటే అద్దె ఇంటిలో ఉండటమే మేలు అంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఒక్కో నెలకి రూ.7.56 లక్షలు వసూల్ చేస్తూనే..! రకరకాల పేర్లతో అదనంగా మరికొన్ని డబ్బులు వసూల్ చేస్తున్నారని, ఇవ్వకుంటే కరెంట్ కట్ చేస్తామని అసోసియేషన్ బెదిరించడం విశేషం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 20:

# డబ్బుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో..!

# వసూళ్ళ దందా..!

## రకరకాల ఖర్చులు చూపించి ఇష్టం వచ్చినట్లు అసోసియేషన్ వసూళ్ళు..!

-2లో



కైసర్ నగర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయం..

### నోటీసుల నేపథ్యంలో.. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో

# కేసీఆర్‌తో హరీశ్ సమావేశం

- కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో సమావేశానికి ప్రాధాన్యత
- కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై కొనసాగుతున్న విచారణ



హైదరాబాద్ పెన్ పవర్:కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందుకున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ భేటీ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగింది. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కావాల్సి ఉండటంతో, ఈ సమావేశానికి రాజకీయంగా

-3లో

### రాష్ట్రంలో మరిన్ని గోదాములు,

# శీతల గిడ్డంగుల నిర్మాణం

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో రైతుల సౌకర్యార్థం మరిన్ని గోదాములు, శీతల గిడ్డంగులు నిర్మిస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరా వు తెలిపారు. ఉత్పత్తుల భద్రత కోసం రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, రైతుబజార్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖలు, మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెడ్‌లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నాబార్డు, ఆర్ఐడీ ఎఫ్ నిధులతో గోదాములు,

-3లో




# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో..! వసూళ్ళ దందా..!





కైసర్ నగర్ 7 బ్లకుల్లో ఇదొక బ్లాక్..




అసోసియేషన్ రశీదులు..





**తెలంగాణలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్‌లో, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల పరిస్థితి దయనీయంగా మారింది.. లబ్ధిదారల ఎంపికలో ప్రభుత్వం డ్రా పద్ధతిని అవలంబించి నప్పటికీ..! బీఆర్ఎస్ నేతల సూచనమేరకే ఇండ్ల కేటాయింపు జరిగిందని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.. ఈ వ్యవహారంలో పేదలకు ఏమేరకు చెందాయో కానీ..! బహుళ అంతస్తుల భవనాలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు, నాలుగు ఐదు ఇండ్లు ఉన్నవారికే ఎక్కువగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ చేశారని, కొన్ని ఆధారాలు ఉన్నాయి.. కానీ సాధించి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు ప్రశ్నించినా పట్టించుకోని విషయం తెలిసిందే.. మరోవైపు వసతులు కల్పించడంలోనూ ప్రభుత్వం విఫలమైంది.. అందుకు నిదర్శనమే కైసర్ నగర్ డబుల్ ఇండ్ల సముదాయంలో మేంటెనెన్స్ పేరుతో లక్షల రూపాయలు వసూల్ చేస్తున్నారని తేటతెల్లం చేస్తోంది..**

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన, పేదల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయం, కొందరికి కాసుల వర్షం కురిపిస్తుంది.. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కైసర్ నగర్‌లో 7-బ్లాక్‌లతో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాన్ని నిర్మించారు.. ఒక్కో బ్లాకులో 108 కుటుంబాలు నివసిస్తున్నారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాల జాప్యమో, లేక లబ్ధిదారులకు కేటాయింపులో ఆలస్యమో తెలియదు కానీ..! గాజులరామారం కైసర్ నగర్ డబుల్ ఇండ్లలోకి మాత్రం నాలుగు నెలల క్రితమే లబ్ధిదారులు గృహప్రవేశం చేశారు.. మొదటి రెండు నెలలు, తమకు కేటాయించిన ఇళ్ళలో ఎవరికి వారు స్వంత ఖర్చులతో చిన్న చిన్న పనులు చేయించుకున్నారు.. లబ్ధిదారులు నిలకడగా తమ ఇళ్ళలో ఉన్నది ఈ రెండు



| Kaiser Nagar 2BHK Double Bedroom | | | | |
|---|---|---|---|---|
| This Month Expenses amount MAR-25 | | | | |
| Total Flats 108 | Less 01 | Flats 107 | Total amount | 81000 |
| 81 Flats amount Received | 26 person pending | | | |
| 1st week drainage work | | | | 3820 |
| wachmen room working | | | | 12000 |
| flor steps&lift steps work | | | | 16500 |
| power bill sampu water | | | | 6152 |
| lift power bill | | | | 9150 |
| Amjad bhai | Maintenance | | | 10000 |
| chetha bandi boy | Maintenance | | | 2000 |
| metar box lock | | | | 100 |
| drainage clining boy&pump | | | | 1300 |
| wachmen material | | | | 920 |
| | | | | |
| | | | Total amount | 61942 |
| Total amount | This month expenses | Balenc Amount | | |
| 81000/- | 61942/- | 19058/- | | |

Note:Main Association maintenance march-25 pending
Lost month pending amount recived 400
lost month balenc amount 60336+400+19058 total bank balance 79794
lost month main maintenance amount 10000rp paid
main association 10000 rp received

నెలలు మాత్రమేనని చెబుతున్నారు.. అసోసియేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక, కమిటీ సభ్యులు ఈ నాలుగు నెల్లలో, వసూళ్ళ దందా మితిమీరి పోతోందని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళవాసులు వాపోయారు.. చివరికి ఎమ్మెల్యేను ఆహ్వానించడానికి ఏర్పాటు చేసే కార్యక్రమానికి కూడా రూ.1 లక్షా 5 వేలు వసూల్ చేశారంటేనే, అసోసియేషన్ దందాపై అంచనా వేయవచ్చు..

## గేటెడ్ కమ్యూనిటీల తరహాలో.. పేదల వద్ద వసూళ్ళు..

పేదోడి సొంతింటి కళ నెరవేర్చడానికి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకాన్ని అమలు చేసిన ప్రభుత్వం..! ఇండ్ల నాణ్యతపై దృష్టి పెట్టలేదని స్పష్టమవుతుంది.. లబ్ధిదారులు ఇండ్లలో అడుగుపెట్టే ముందే, ఒక్కో కుటుంబం తమకు కేటాయించిన ఇండ్లకు, తుది మెరుగులు దిద్దడానికి సుమారు రూ.2 లక్షల వరకు లబ్ధిదారులకు అదనంగా ఖర్చు పెట్టుకున్నట్లు వాపోతున్నారు.. మరోవైపు ఇళ్ళలోకి అడుగుపెట్టి నాలుగు నెలలు గడవక ముందే, నెలసరి నిర్వహణ ఖర్చులతో పాటు, అసోసియేషన్ అదనపు వసూళ్ళ దందా..! అసోసియేషన్ సభ్యులు, గేటెడ్ కమ్యూనిటీ తరహాలో, నిర్వహణ ఖర్చులు చూపిస్తున్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.. కొత్తగా నిర్మించిన

ఈ డబుల్ బెడ్‌రూమ్‌ల ఇండ్లకు, వాటర్ ప్రూపింగ్ రిపేర్‌లట..! మరోవైపు లబ్ధిదారులు గృహప్రవేశం చేసి నాలుగు నెలలు మాత్రమే..! లిఫ్టలకి విద్యుత్ బిల్లులు ఎంత వస్తున్నాయో అడిగినా చెప్పరట, ఈనెల 25న లబ్ధిదారులతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సమావేశ కార్యక్రమం ఉందని, అందుకు అదనంగా మరికొంత డబ్బు వసూళ్ళు చేస్తున్నారని, లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు..

## నోటీసుల నేపథ్యంలో.. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో హరీశ్ సమావేశం

- మొదటి పేజి తరువాయి

ప్రాధాన్యత ఏర్పడింది.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన బ్యారేజీల నిర్మాణంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు జూన్ 5న విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్‌తో పాటు, గత ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్ రావు, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు కూడా కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరిగాయి. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రాజెక్టు రూపకల్పన, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల పర్యవేక్షణ వంటి అంశాల్లో వీరి పాత్ర కీలకంగా ఉంది. ఈ నేపథ్యంలోనే కమిషన్ నోటీసులు జారీ చేసి, వారి నుంచి వివరణ తీసుకోనుంది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో పాటు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలోనూ నాణ్యతా లోపాలున్నాయన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఈ కమిషన్ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, డిజైన్, నాణ్యత నియంత్రణ, చెల్లింపులు, అకౌంట్స్ వంటి అంశాలపై దృష్టి సారించింది. నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు సహా పలువురిని ఇదివరకే విచారించి, వారి నుంచి వివరాలు సేకరించింది.

## రాష్ట్రంలో మరిన్ని గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణం

- మొదటి పేజి తరువాయి

శీతల గిడ్డంగుల సామర్థ్యం పెంచుతాం. ప్రతి యార్డు పరిధిలో స్థలాలు ఎంపిక చేసి.. ప్రతిపాదనలు ఇవ్వాలి. యార్డుల్లో, రైతుబజార్లలో దళారులు, దొంగల బెడదను నివారించాలి. వానాకాలం సీజన్ కోసం ఇప్పటికే 40 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లను జిల్లాలవారీగా సిద్ధం చేశాం. 15 రోజుల్లో 2 కోట్ల ప్యాకెట్లు అందుబాటులోకి వస్తాయి. రైతులకు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తాం. జొన్నల సేకరణలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలి. డీసీసీబీలు, అపెక్స్, వ్యవసాయ సహకార సంఘాల్లో ఆడిటింగ్ నిర్వహించి... అక్రమాలకు పాల్పడినవారి నుంచి నిధులు రికవరీ చేయాలి. దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న పీఏసీఎస్‌ల సీఈవోలను వెంటనే బదిలీ చేయాలి. నాలుగేళ్ల క్రితం ఆయిల్‌పామ్ వేసిన రైతులు ఉత్పత్తులను సాధిస్తున్నారో, లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలి” అని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సంచాలకుడు గోపి, ఉద్యాన సంచాలకురాలు యాస్మిన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటాన్ని దహనం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఉమ్మడి ఆదిలాబాద్ పెన్ పవర్ మే 20:**

గత రెండు రోజుల క్రితం కాసిపేట మండలంలో కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోదీ చిత్రం పటం దగ్ధం చేయడం జరిగింది. ఈ దుశ్చర్యని ఖండిస్తూ కాసిపేట మండలంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి అనంతరం ప్రధాని చిత్ర పఠాన్ని దహనం చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ కి వినతిపత్రం అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.ఒక వైపు ప్రపంచ దేశాలు నరేంద్ర మోదీ ని ప్రశంసిస్తూ భారత దేశం వైపు చూస్తుంటే మన దేశంలొ ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశ ప్రతిష్టకు చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా ప్రవర్తించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. దళితులను చిన్నచూపు చూసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, దళితుల ఆరాధ్య దైవం అయినా అంబేద్కర్ ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, 70 సంవత్సరాలు భారత దేశంలో అధికారంలో ఉండి దేశం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ కి కనీస గౌరవం కల్పించని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దళితుల కోసం పోరాడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని



అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే నాయకులు నరేంద్ర మోదీ అని గుర్తు చేశారు. అంబేద్కర్ పుట్టినప్పటి నుండి వారు తిరిగిన పలు ప్రదేశాలను పంచ తీర్థలుగా తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోదీ ది అని, అంబేద్కర్ కి భారత రత్న భిరుదు ఇచ్చి గౌరవించిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వం అని అన్నారు. అలాంటి గొప్ప మహానుభావుని చిత్ర పఠాన్ని దహనం చేసిన వారి మీద వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల రానున్న రోజుల్లో ఈ దుశ్చర్య కి ప్రతీ చర్య చేస్తామని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్,తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, కల్లపల్లి నవీన్,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, మాజీ పట్టణ బీజేవైఎం అధ్యక్షులు కుని రాజుల అరవింద్, షేక్ గౌస్ బాబా, చింతకింది లావణ్య, కోదాటి కళావతి, కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

## షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మే 20:**

కేంద్రలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, సిఐటియు, ఏఐటియుసి, టియుసిఐ ఆధ్వర్యంలో ర్యాలీ.. జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు సిఐటియు, ఏఐటియుసి, టియుసిఐ,బీఆర్టియు ఆధ్వర్యంలో ర్యాలీ. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారు. ఈ కొత్త చట్టాల వలన కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కులు కోల్పోయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తూ. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమాన్ని దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుందని అన్నారు..

**కార్పోరేట్ వ్యవస్థకి ఊడిగం..**

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు.. పెద్దపెద్ద పెట్టుబడిదారులకు కార్పొరేట్ యజమానులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను అదానీ అంబానీలకు కట్టబెడుతూ, కార్మికులను బానిసలుగా మార్చే కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలను తిప్పికొడతామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు స్వామి, శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ కుత్బుల్లాపూర్

మండల అధ్యక్ష కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్ , ఈ దేవదానం, టియుసిఐ రాష్ట్ర నాయకులు వి.ప్రవీణ్ బిఆర్‌టియు రాష్ట్ర నాయకులు రవి సింగ్, కార్మిక సంఘాల నాయకులు ఉమా మహేష్, హరినాథ్ రావు, నర్సింహారెడ్డి, కనకయ్యు, కే.శీను కరుణాకర్, భాష అశోక్ రెడ్డి, సుంకి రెడ్డి దుర్గా నాయక్ మల్లారెడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్నెట్ లో ఓ రేంజిలో ట్రెండింగ్ అవుతున్న 'తెలంగాణ'... కారణం ఇదే!




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఇంటర్నెట్ లో టాప్ లెవల్లో ట్రెండింగ్ అవుతోంది. అందుకు కారణం అందాల పోటీలే. హైదరాబాద్ నగరం ఇప్పుడు అంతర్జాతీయ అందాల పోటీలకు కేంద్ర బిందువుగా మారింది. ప్రతిష్ఠాత్మకమైన 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇస్తుండటంతో, భాగ్యనగరానికి ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం లభిస్తోంది. ఈ పోటీల కారణంగా హైదరాబాద్ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది. వివిధ దేశాలకు చెందిన అందాల రాణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వారు తమ అనుభవాలను, హైదరాబాద్ నగర సౌందర్యాన్ని, ఇక్కడి విశేషాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. దీంతో వారి పోస్టులకు లక్షలాది వ్యూస్ వస్తుండగా, వేల సంఖ్యలో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన మిస్ వరల్డ్ పోటీలతో పోలిస్తే, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ ఎడిషన్‌కు వస్తున్న స్పందన అపూర్వమని, సోషల్ మీడియా పోస్టుల ద్వారా వెల్లడవుతోంది. సాధారణంగా మిస్ వరల్డ్ పోటీలు ఎక్కడ జరిగినా వాటికి ప్రపంచవ్యాప్తంగా మంచి ప్రచారం లభిస్తుంది. అదొక అంతర్జాతీయ వేడుక కాబట్టి స్పందన కూడా అదే స్థాయిలో ఉంటుంది. అయితే, ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ 72వ ఎడిషన్‌కు గతంలో ఎన్నడూ లేనంతగా ఆన్‌లైన్‌లో స్పందన వస్తుండటం విశేషం. దీనికి తోడు, ఈ అందాల తారలు ప్రతీరోజూ తెలంగాణలోని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శిస్తున్నారు. వారి పర్యటనల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చూడచక్కని ప్రాంతాల గురించి కూడా ప్రపంచానికి తెలుస్తోంది. ఇది హైదరాబాద్ నగరానికే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది.

# వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ పరిశీలకులు పక్రుద్దిన్ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ చైర్మన్లు ,ఇతర ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా ఎఐసిసి సెక్రటరీ గతంలో ఎన్ఎస్ యు ఐ అధ్యక్షురాలిగా, పార్లమెంట్ సభ్యుడు గా ఇప్పుడు తెలంగాణ ఇన్చార్జి గా మీనాక్షి నటరాజన్ క్షేత్ర స్థాయిలో పార్టీ స్థానిక సంస్థల్లో కూడా విజయం సాధించాలని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడప గలుగుతారో వారే గ్రామ అధ్యక్షుడు గా ఎన్నుకోండి.మండల అధ్యక్షులు గా సమష్టిగా నిర్ణయం తీసుకోండిమీ అందరి కృషి శ్రమ తో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.గతంలో అమలవుతున్న కార్యక్రమాలు తీసేయకుండా కొనసాగిస్తూనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్ల కి 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ ,ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం..ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకుపోయి అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా బాధ్యత మీదిగ్రామ,మండల, జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు కూడా క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలి.నీటిపారుదల పథకాలు కలికోట సూరమ్మ, అప్పర్ మానరు పనులు పూర్తి చేస్తున్నాం.శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఆలయం అభివృద్ధి చేస్తున్నాం



ఆర్థికంగా చిన్నాభిన్నం చేసి పోయారు కొంత ఇబ్బంది ఉంది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతి పౌరుడు తెలుసుకునేలా చేయడం జరిగిందిప్రతి పథకం పేదవాడికి అందేలాగా చేస్తున్నాం.

నిన్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించాంసోలార్ ద్వారా మోటార్ సిస్టమ్ అమలు చేస్తున్నాంనిన్న 12600 కోట్లతో అచ్చంపేట లో ఈ పథకం ప్రారంభించుకున్నాంరాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.హుస్నాబాద్ నియోజకవర్గంలో 1200 డబుల్ బెడ్ రూం సంక్షన్ చేస్తే 200 ఇల్లు కూడా నిర్మించలేదు.. 230 ఇల్లు ములకనురు సీఎం దత్తత తీసుకున్న గ్రామం వె ఉన్నాయిమేము ఒక సంవత్సరంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాంపేదలల్లో పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.ప్రతిదీ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు

క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

మన ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేస్తుంది. వేములవాడ నుండి ముంబై కి ఏసీ బస్సు పోయేలా ప్రారంభం చేసుకుంటున్నాం.

వేములవాడ ఆలయ అభివృద్ధి లో శృంగేరి పీఠాధిపతి చెప్పిన సలహా మేరకే విధంగానే జరుగుతుంది. ఇందులో వ్యక్తిగత రాజకీయ అవకాశాలు లేవువేములవాడ ఆలయ అభివృద్ధి లో వ్యాపారాలు ఇబ్బందులు పెట్టాలని మాకు లేదు. పూజ కార్యక్రమాలకు ఇబ్బందులు లేవు భక్తుల మనోభావాలు మేరకే ఆలయ అభివృద్ధి జరుగుతుంది. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలిమండలాలు గ్రామాల్లో పార్టీ పునఃనిర్మాణం జరగాలి అనుబంధ సంఘాలు, యువజన సంఘాలు బలోపేతం కావాలి.

## కేసీఆర్‌కు నోటీసులు... స్పందించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి



**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ అంశంపై తెలంగాణ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పందిస్తూ, కేసీఆర్ విచారణకు హాజరుకావాలని, చట్టం ముందు అందరూ సమానమేనని పేర్కొన్నారు. పెద్దపల్లిలో మంగళవారం నాడు విలేకరులతో ఆయన మాట్లాడుతూ, "నోటీసులు ఇప్పుడే జారీ అయ్యాయి కదా.. ఆయన (కేసీఆర్) విచారణకు హాజరవుతారనే భావిస్తున్నాను. ఒకవేళ తప్పు చేయకపోతే భయపడాల్సిన అవసరం ఏముంది?" అని బీఆర్ఎస్ అధినేతను సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా, కాళేశ్వరం విషయంలో గతంలో తనపై కేసీఆర్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టిందని, ఆ కేసులను ఎనిమిదేళ్ల పాటు ఎదుర్కొన్నానని మంత్రి గుర్తు చేసుకున్నారు. తన తప్పేమీ లేదని చివరికి కోర్టు ఆ కేసును కొట్టివేసిందని ఆయన వివరించారు.

## శ్రీ వెంకటేశ్వర దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న హరీష్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ వెంకటేశ్వర దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి ని దర్శించుకొని చిన్న జీయర్ స్వామి వారి తీర్థ గోష్టి కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గోన్నారు. సామాన్య కార్యకర్తగా హరీశ్రావు కార్యక్రమంలో పాల్గోన్నారు. దేవాలయం లో తీర్థ గోష్టి కార్యక్రమంలో భాగంగా కిక్కిరిసిన భక్తులను చూసి ఇబ్బంది కాకుండా స్వయంగా తానే భక్తులను పంపించారు. రద్దీ కారణంగా భక్తులకు ఇబ్బందులు రాకుండా వాలంటీర్ పని కుడా చేసారు.

## శ్రీధర్ బాబును భర్తరఫ్ చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**దళిత ఎంపీని అవమానించేలా వ్యవహరించిన మంత్రి శ్రీధర్ బాబును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని పలు మాల సంఘాలు హైదరాబాద్ లో ఆందోళనకు దిగాయి. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ... ట్యాంక్ బండ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. కాళేశ్వరం వద్ద సరస్వతి నది పుష్కరాల్లో... పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ప్రోటోకాల్ పాటించకుండా వివక్ష చూపారని అల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాజ్ ఉస్తాద్ మండిపడ్డారు. స్థానిక ఎంపీ అయినా.. ప్రోటోకాల్ పాటించకుండా అవమానించారన్ని ఇదేమిటని ప్రశ్నించిన దళిత కార్యకర్తలను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. పుష్కరాల్లో దళిత ఎంపీని కావాలనే అవమానించేలా చేశారన్నారు. ఫ్లెక్సీల్లోనూ ఎంపీ ఫొటో లేకుండా చేశారని,...యువకుడు రాజకీయంగా జిల్లాలో ఎదుగుతున్నాడని ఓర్వలేక స్థానిక మంత్రి శ్రీధర్ బాబు ఇదంతా చేస్తున్నాడని ఆరోపించారు. తక్షణమే ముఖ్యమంత్రితో పాటు అధికారులు 48గంటల్లో స్పందించాలని... లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామ పంచాయ తీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రం లోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావుల తో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్య త్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుంద ని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారమే జూన్ 2 నాటికి నియమిస్తామని, ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డు మాన్యువల్ గా రాసి గ్రామంలో నోటీసు బోర్డుపై అతికిస్తామని మంత్రి తెలిపారు. భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామ ని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నామని , వీరికి



మరో వారం రోజులలో శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నా రని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామా లకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యల ను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదట గా ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకు న్నామని, జూన్ రెండు లోపు ఎంపిక చేసిన పైలెట్ మండలాలోని భూ సమస్య లను పరిష్కరిస్తామని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థలో ఏదైనా సమస్య వస్తే కోర్టు వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా తహసి ల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.సిసిఎల్ఏ స్థాయిలో న్యాయం జరగకపో తే ప్రజలు కొత్తగా ఏర్పడిన ట్రిబ్యునల్ సంప్రదించ వచ్చుని, రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి మండలం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారుల రైతులు వద్దకు వస్తారని, రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాల కతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 20 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్, రైతు భరోసా, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేశామని అన్నారు.అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా అందించేం దుకు సమీకృత గురుకులాల ను నిర్మిస్తున్నామని అన్నారు.

యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. గిరిజనులకు ఉన్న పోడు భూములను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని 12 వేల 600 కోట్లతో చేపట్టిందని అన్నారురాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్సారెస్పీ డీ 83,డీ86 కాల్వల క్రింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని అన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు టెండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయ ని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు.

భారతదేశ సరిహద్దుల అంశంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణం గా తమ మద్దతు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో ఇందిరా గాంధీ అమెరికా నాయకత్వం ఎదిరించి పాకిస్థాన్ ను యుద్ధంలో చిత్తు చేసి ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని, నేడు అమెరికా ఒత్తిడికి తలొగ్గి రాజీపడటం దురదృష్టకరమని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందని అన్నారు. గత 10 సంవత్స రాల కాలంగా గత ప్రభుత్వం అసలు గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించ లేక పోయిందని అన్నారు. రైతులకు 2 లక్షల పంట రుణ మాఫీ, సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయలు బోనస్ , రైతు కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టు వెళ్లాల్సిన ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు.

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు.

గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని అన్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపా రు. మన పెద్దపల్లి జిల్లాలో గత పాలకుల హయాంలో లక్షా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా నేడు ప్రజా ప్రభుత్వంలో 2023-24 లో 2 లక్షల 58 వేల 502 మెట్రిక్ టన్నుల, 2024-25 లో 2 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే రైతులకు ముందస్తుగా 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లింపు చేశామని , దీనికి కృషి చేసిన కలెక్టర్ , జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.

# విద్యుత్ సర్క్యూట్తో యువకుడు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి రెవెన్యూ గ్రామ పరిధిలోని ఎర్రగుంట కొట్టాల సమీపంలో గూడూరు గ్రామానికి చెందిన లాల్ బాషా (గౌండ లాల్ భాష) పొలంలో విద్యుత్ లైన్లు లాగుతుండగా సి.బెళగల్ మండలం పొలకల్ గ్రామానికి చెందిన గొల్ల తిరుపాల్ కుమారుడు గొల్ల రాజు(17) విద్యుత్ శాఖ గురై మృతి చెందాడు. పోలకల్ గ్రామానికి చెందిన గొల్ల శేఖర్ సి.బెలగల్ సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్తో తో పాటు, విద్యుత్ కాంట్రాక్ట్ పనులు కూడా నిర్వహిస్తున్నాడు.

గ్రామానికి చెందిన రాజును కాంట్రాక్టర్ శేఖర్ బ్రాహ్మణ దొడ్డి గ్రామ పరిధిలో విద్యుత్ పనులు చేయడానికి తీసుకెళ్లాడు. విద్యుత్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ గురై రాజు మృతి చెందాడు.విద్యుత్ పనులు చేస్తున్న ప్రదేశం బ్రాహ్మణ దొడ్డి గ్రామ పరిధిలో ఉన్నది. కాంట్రాక్టర్ శేఖర్ బ్రాహ్మణ దొడ్డి పరిధిలో విద్యుత్ ఎల్.సి పనులు చేస్తున్నారు. కానీ పనిచేసే ప్రదేశం

పొనకల్ గ్రామం విద్యుత్ పరిధిలోకి వస్తుంది. పొన్నకల్ గ్రామ పరిధిలో ఎల్ సి తీసుకోకుండా విద్యుత్ పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ మరియు విద్యుత్ లైన్మెన్ల నిర్లక్ష్యం నిండు ప్రాణం బలైందని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు విచారణలో కాలయాపన...

# రైతుల ఆత్మహత్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను పొడిగించి కాలయాపన చేస్తున్నట్లు బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియా సమావేశంఈ విచారణకు గడువు పూర్తయినా, దానికి సంబంధించి ఎవరికైనా నిర్దిష్ట బాధ్యత కేటాయించకుండా, విచారణను నీరు కార్చుతున్నట్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే విచారణ గడువు పూర్తయినప్పటికీ, ప్రతి రోజూ కొందరు మాత్రమే విచారణకు హాజరయ్యేలా సమన్లు పంపుతూ, విచారణను నిర్దిష్టంగా కొనసాగించక గడువును మళ్లీ పొడిగిస్తోందని ఆయన విమర్శించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఇలాంటివి గతంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల విచారణలో కూడా జరిగాయని, దాన్ని నీరుగార్చడం వలన దోషులను శిక్షించలేని పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇప్పుడు అదే పునరావృతమవుతోందని హెచ్చరించారు. కాళేశ్వరం విచారణ విషయంలో కూడా అదే పరిస్థితి దృష్టిలోకి వస్తోందని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన కుంటుపడినదిగా, రైతులకు కావలసిన మద్దతు అందకుండా, అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని



ఎన్.వి.ఎస్.ఎస్. ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థుల ఫీజు రీఇంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉన్నత విద్య సాధించడంలో సమస్యలు ఎదుర్కొంటున్న విషయాలను కూడా ఆయన తెలిపారు. కేంద్ర పథకాల అమలు బాటలో తెలంగాణ ప్రభుత్వం బలహీనంగా ఉందని, కేంద్ర పీఎం కుసుమ్ పథకం వంటి పథకాల సబ్సిడీలను కూడా విడుదల చేయడంలో విఫలమవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాత పథకాల అమలుకు ఆటంకాలు కలిగిస్తూ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు నష్టమే చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ పరిస్థితుల్లో రాజకీయ పార్టీల మధ్య డీల్స్, అంతర్గత ఒప్పందాలు ప్రజలకు మేలు చేయవని, బిజెపి మాత్రం ప్రజల కోసం నిజాలను బయటపెట్టి ప్రజల శ్రేయస్సు కోసం నిలబడుతుందని ఎన్.వి.ఎస్.ఎస్. పేర్కొన్నారు.ఇప్పటి వరకు భారతీయ జనతా పార్టీలో పెద్ద చేరికలు లేనప్పటికీ, ప్రజల మద్దతుతో తెలంగాణలో మరింత బలోపేతం అవుతుందన్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్య విధానంలో, సమయానుగుణంగా జరుగుతుందని పేర్కొన్నారు.

# రైస్ జన్యు మార్పిడి విషయంలో కేంద్రం

# తీసుకున్న నిర్ణయం హేయనీయం

**హైదరాబాద్ పెన్ పవర్:**
రైస్ జన్యు మార్పిడికి కేంద్రం అనుమతించడాన్ని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. దీనిపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి లేఖరాశారు. రైస్ జన్యు మార్పిడి విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం అత్యంత తీవ్రమైందని అభివర్ణించారు. ఈ నిర్ణయం వల్ల దేశంలో ఉన్న ఫుడ్ సిస్టమ్ పై ప్రభావం చూపుతుందన్నారు. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా వున్నప్పుడు ఆహార పంట అయినా వంకాయ జన్యు మార్పిడిని కాంగ్రెస్ వ్యతిరేకించిందని గుర్తుచేశారు. అప్పటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్.. రాష్ట్ర రైతాంగం అభిప్రాయాన్ని మన్నించి ఆ ప్రయత్నాన్ని ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్రం లో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎవరిని సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. వరి ధాన్యాన్ని ఎక్కువ ఉత్పత్తి చేసే రాష్ట్రం తెలంగాణ అని.. ఇక్కడి రాష్ట్ర రైతాంగం తరుపున రైతు కమిషన్ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రైస్ వినియోగదారుడిపై కూడా తీవ్రమైన ప్రభావం పడ్తుందని, ఎక్కువ శాతం వరి పండించే తెలంగాణపై ఈ నిర్ణయంతో తీవ్రమైన ఆర్థిక ప్రభావం పడుతుందని చైర్మన్ కోదండరెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. అంతేకాదు విత్తన హక్కుకు కూడా భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత కీలకమైన ఈ నిర్ణయం తీసుకోకముందు రాష్ట్ర అభిప్రాయం తీసుకోకపోవడం బాధాకరమని తెలిపారు, అంతేకాదు వినియోగదారులను పరిగణలోకి తీసుకోకపోవడం తీవ్రమైన విషయంగా కమిషన్ పరిగణిస్తుందన్నారు. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భారతదేశ వ్యవసాయము రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు.

## మినీ మహానాడు లో టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్ పెన్ పవర్:** అనంతపురం టీడీపీ మహానాడులో కలకలం కలకలం రేగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతుండగా ఓ కార్యకర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎస్సీ సెల్ నగరాధ్యక్షుడిగా ఉన్న వెంకటేశులు అనే వ్యక్తి సభ జరుగుతుండగానే ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పట్టించుకోవడం లేదని, పార్టీలో కష్టపడ్డ వారికి ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఎన్నిసార్లు కలిసినా పట్టించుకోలేదని ఆరోపించారు.

## వృద్ధుడికి పెళ్లి చేస్తామంటూ.. మహా నగరంలో మాయ లేడీలు..





**హైదరాబాద్ పెన్ పవర్:** వృద్ధులకు పెళ్లి చెస్తామంటూ ఇద్దరు కిలేడీలు మోసం చేస్తున్నారు. సంపన్నులు, రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారు. మ్యారేజ్ బ్యూరో పేరుతో ప్రకటనలు ఇచ్చి.. వృద్ధులను టార్గెట్ చెస్తున్నారు. ఓ వృద్ధుడికి బుధవారం పెళ్లి నిశ్చయం చేసారు. పెళ్లి షాపింగ్ పేరుతో రెండు లక్షలు కాజేసారు. బాధిత వృద్ధుడు పెళ్లి బట్టలు వేసుకుని.. పెళ్లి కోసం సిద్ధంగా ఉన్నాడు. సమయానికి రాకపోవడంతో మోసపోయానని గ్రహించాడు. మహంకాళి పోలీసులకు ఫిర్యాదుచేసాడు. దాంతో వారిద్దరిపై .కేసు నమోదు అయింది. ప్రస్తుతానికి ఇద్దరు మహిళలు పరారీలో వున్నారు.

## బ్యాటరీ పేలి వాహనాల షెడ్డు ధ్వంసం

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని హైదరాబాద్ ఓల్డ్ జాతీయ రహదారి రోడ్డులో ఉన్న ధన గ్యారేజ్ లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మంగళ వారం ఉదయం తెల్లవారుజామున నాలుగున్నర గంటల సమయంలో ధన గ్యారేజ్ లో నిలిపి ఉన్న ఓ ఇండికా బ్యాటరీ పేలింది. పక్కనే ఉన్న వాహనాలకు ఈ మంటలు అంటుకోవడంతో ఆరు వాహనాలు కాలిపోయాయి. ఒక 18 మోడల్ షిఫ్ట్ డిజైర్ వాహనం కాలి బూడిద అయ్యింది. అదేవిధంగా ఆల్టో, జీతో గూడ్స్ వెహికల్, ఇండికా, రెండు హుండాయ్ ఎక్సెంట్ కార్లు మంటలకు ధ్వంసం అయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. బుచ్చి గూడ కు చెందిన ధన గ్యారేజ్ యజమాని గణేష్ ఎప్పటిలాగే రాత్రి పనులు చేసుకుని గ్యారేజ్ కు తాళం వేసి వెళ్ళిపోయారు. అయితే ఇండికా కార్లు ఏం జరిగిందో తెలియదు కానీ ఒక్కసారిగా బ్యాటరీ పేలిందని ఆ మంటలు ఇతర వాహనాలకు అంటుకొని ఇలా జరిగిందని చెబుతున్నారు. సంఘటన జరిగిన సమయంలో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు అక్కడికి హుటాహుటిన చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే ఆరు వాహనాలు దగ్ధం అయ్యాయి. దాదాపు 15 నుండి 20 లక్షల వరకు నష్టం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

# జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలి :

**హైదరాబాద్ పెన్ పవర్:**
జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.
మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎ డి బి రోడ్లు పనులు పూర్తి చేయాలని అన్నారు.
ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డెప్యూటీ తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలకొండపై పచ్చదనాన్ని మరింత పెంచుతాం



**హైదరాబాద్ పెన్ పవర్:**
తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం ఉదయం టీటీటీ ధర్మకర్తల మండలి సమావేశం జరగింది. టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ధర్మకర్తల మండలి పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ వివరాలను టీటీడీ ఈవో జె.శ్యామలరావు మీడియాకు వివరించారు.

### టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం ముఖ్య నిర్ణయాలు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్నిఅటవీశాఖ ద్వారా 68.14 శాతం నుండి 80 శాతానికి పెంచేందుకు నిర్ణయం. ప్రభుత్వ ఆమోదం వచ్చాక దశలవారీగా 2025-26 సంవత్సరంలో రూ.1.74కోట్లు, 2026-27 సంవత్సరంలో రూ.1.13కోట్లు, 2027-28 సంవత్సరానికి రూ.1.13కోట్లు ప్రభుత్వ అటవీశాఖకు విడుదల చేసేందుకు నిర్ణయం.
తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారు చేసేందుకు ఆర్కిటెక్ట్ ల నుండి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం.
తిరుమలలోని విశ్రాంత భవనాల పేర్లు మార్పులో మిగిలిన ఇద్దరు దాతలు స్పందించలేదు. దీంతో ఈ విశ్రాంతి గృహాల పేర్లను టీటీడీనే మార్పు చేయాలని నిర్ణయం. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.
తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజును నిర్ణయించే అంశంపై ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం.
ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలను భక్తులు విశేష సంఖ్యలో సందర్శిస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలను మరింత పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం.
రాయలసీమకే తలమానికంగా ఉంటూ ఎందరో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆర్థిక సహాయంగా ఏడాదికి ఇప్పుడు అందిస్తున్న రూ.60కోట్లతో పాటు అదనంగా మరో రూ.71 కోట్లు అందించేందుకు ఆమోదం. స్విమ్స్ మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందకు ప్రస్తుతం ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది నియామకం చేపట్టేందుకు నిర్ణయం. అదేవిధంగా 85శాతం నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవంతులను (ఆంకాలజీ మరియు పద్మావతి చిన్ని పిల్లల ఆసుపత్రిలతో కలిపి) త్వరలోనే మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేలా నిర్ణయం. శ్రీవారి వైద్య సేవను కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం.
టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం.
తిరుమల ఆలయ భద్రతను దృష్టిలో పెట్టుకుని యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడాలని నిర్ణయం. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఆధికారులకు ఆదేశం.
ఒంటిమిట్టలో భక్తులకు అన్నదానం సేవలను మరింత పెంచాలని నిర్ణయం.
తుళ్లూరు మండలం అనంతవరంలోని టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయం. ఇందుకు రూ.10 కోట్లు కేటాయించేందుకు ఆమోదం.
శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవల్ చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం.

## పొరపాట్లకు తావు లేకుండా రీ సర్వే నిర్వహించండి: ఆర్డీఓ కిడారి సందీప్

**హైదరాబాద్ పెన్ పవర్:**సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 119 లో రెండో బృందం నిర్వహిస్తున్న రీ సర్వేను ఆర్డిఓ కిడారి సందీప్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వేను నిర్వహిస్తుందని, రీ సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రీ సర్వే నిర్వహించే ప్రాంతాలలో రైతులకు ఒక రోజు ముందుగానే సమాచారం అందించాలని తెలిపారు. రైతుల సమ్మతితోనే రీ సర్వేను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పురుషోత్తముడు, మండల సర్వేయర్ నాగభూషణం, వీఆర్వోలు మంజీర, సాయి రమణ, గ్రామ సర్వేయర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుడా పరిధిలో కొత్త లేఔట్ల ఏర్పాటుకు స్థలాలను పరిశీలన చేస్తున్నాం.

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలోని సూళ్లూరు పేట, నాయుడుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో కొత్తగా లేఅవుట్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను పరిశీలన చేస్తున్నామని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం తుడా అధికారులతో కలసి నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో లేఅవుట్లు వేయడానికి అనువైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా తుడా పరిధిలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండే భూములను గుర్తిస్తున్నామని అన్నారు. ఆ భూములు కొనుగోలు చేసి అందులో లేఅవుట్లు వేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఉపాధ్యక్షులను కలిసి సూళ్లూరుపేట లోని పార్క్ ను, రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. తుడా పరిధిలో బడ్జెట్ పరిశీలించి అన్ని పనులు చేయిస్తామని అన్నారు. ఈ స్థల పరిశీలనలో తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, సిపిఒ దేవికుమారి, ఎల్.ఏ.ఓ. సుజన, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ముక్కంటి సేవలో సినీ నటి అషు రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** శివయ్య దర్శనం మనస్సు కు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని సినీ నటి అషు రెడ్డి తెలిపారు. ఆమె మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని గురుదక్షిణామూర్తి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం తీసుకున్నారు. అషు రెడ్డి కు అభిమానులు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అషు రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శివయ్య ఆశీస్సులతోనే పలు సినిమాల్లో నటించే అవకాశాలు వస్తున్నాయన్నారు.ప్రస్తుతం హిందీ సినిమాలో నటిస్తున్నాని తెలిపారు. శివపార్వతుల దీవెనల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయం కు వచ్చినట్లు వివరించారు

## సిద్దిపేట జిల్లాలో అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగు

**హైదరాబాద్ పెన్ పవర్:**సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 22-05-2025 నుండి 29-05-2025 వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 27 పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ -2023 సెక్షన్ విదించనైనది, 22-05-2025 నుండి 29-05-2025 వరకు ఉదయం 700 నుండి సాయంత్రం 7:00 వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టు దిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్ లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పని సరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

## కాశింత వర్షం వస్తే ఆ రోడ్లు బురదమయమే

**హైదరాబాద్ పెన్ పవర్:**రెండు రోజుల క్రితం కురిసిన కాసింత వర్షానికి పురపాలక పట్టణమైన మైదుకూరులో చాలా రోడ్లు బురద బురదమయమై పాదచారులు సైతం నడవలేని స్థితికి ఆ రోడ్లు తయారై నాయి పట్టణంలోని పదో వార్డు కు చెందిన ఆ రోడ్డు దుస్థితి మరి అత్వాన్నంగా తయారైందని ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాలకులు మారుతున్నారు కానీ ఈ రోడ్డును మాత్రం బాగు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ నాయకులకు అనేకసార్లు ఈ రోడ్డు విషయం తెలియజేసిన తమకేమాత్రం పట్టనట్లు చూస్తాం చేస్తాం అని చెబుతున్నారు తప్ప ఈ రోడ్డు గురించి పట్టించుకున్న పాపాన పోలేదని పదవ వార్డ్ లో నివసిస్తున్న ప్రజలు తెలియజేస్తున్నారు పదో వార్డు నుంచి పాతూరు తదితర గ్రామాలకు వెళ్లాలంటే ఈ దారి వెంటే వెళ్లాల్సి ఉంది నిత్యము అనేక వాహనాలు వస్తూ పోతుంటాయి అయితే చిన్నపాటి వర్షం వచ్చిన రోడ్లు నిండా నీరు నిలవడంతో పాటు గుంతల మయంగా మారిపోతుందని వాహనాల రాకపోకల వల్ల గుంతల్లో ఉన్న మురికి నీరు కూడా తమ ఇళ్లల్లో సైతం చిపడుతోందని ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మోటర్ బైక్లు సైకిలలో వర్షం వచ్చినప్పుడు వెళ్లాలంటే ఈ రోడ్లు వెంట నిత్యం ఎవరో ఒకరు కింద పడిపోతుంటారని అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పదవ వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పాలకపక్ష పార్టీ నాయకులు స్పందించి ఈ రోడ్డును బాగు చేసి కారు రోడ్డుగా గాని సిమెంట్ రోడ్ అయినా వేయాలని పదో వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు:

**హైదరాబాద్ పెన్ పవర్:**పశువుల రవాణా విషయంలో వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.




శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.

ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు వాలిడ్ డాక్యుమెంట్స్, ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు.

పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ సీజ్ చేస్తామన్నారు.

జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ వివరాలు:
రంగదాంపల్లి ఎక్స్ రోడ్,
సిద్దిపేట రూరల్ పిఎస్ చౌరస్తా,
అనంతసాగర్,
అక్బర్ పేట ఎక్స్ రోడ్,
అనభేరి చెక్పోస్ట్ హుస్నాబాద్,
గుర్జకుంట క్రాస్ రోడ్,
వంటిమామిడి చౌరస్తా.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన




పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్నచర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామని అన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్ల్యు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సిఐలు రాము, బాబా, ్పల్లయ్య పాల్గొన్నారు.